# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం 15 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition







# ప్రపంచంతోనే పోటీ పడతాం.. పక్క రాష్ట్రాలతో కాదు

## కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజా గొంతుక డెస్క్**



అంతర్జాతీయ, జాతీయ స్థాయి కంపెనీలతో చేసుకునే ఒప్పందాలు ఎప్పటికప్పుడే కార్యరూపందాల్చేలా కొత్తగా తెలంగాణ ఇన్వెస్టర్స్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. టెక్నాలజీ, స్కిల్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ తదితర రంగాల్లో అపారమైన అవకాశాలున్న తెలంగాణలో పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వమే భరోసా ఇస్తుందని చెప్పారు. రాబోయే పదేండ్లలో తెలంగాణను 1ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం 'తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్ ' నినాదంతో ప్రజాప్రభుత్వం పకడ్బందీగా ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ ప్రపంచంతోనే పోటీపడుతుంది కానీ పక్క రాష్ట్రాలతో కాదని సీఎం అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత నాలుగో నగరమైన ఫ్యూచర్ సిటీని ప్రపంచ అవసరాలు తీర్చగలిగేలా 'చైనా ప్లస్ వన్ కంట్రీ' స్థాయిలో ఉంటుందని చెప్పారు.దిగ్గజ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కోకాపేటలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉన్నతాధికారులు, కాగ్నిజెంట్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కాగ్నిజెంట్ సంస్థకు దేశంలోనే హైదరాబాద్ అతిపెద్ద కేంద్రంగా మారిందని, ప్రస్తుతం సుమారు 65వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారని, తద్వారా తెలంగాణలో ఉద్యోగాలు కల్పించే రెండో అతిపెద్ద సంస్థగా కాగ్నిజెంట్ ఎదగడం గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందించారు. దావోస్ పర్యటనలో అంగీకారం కుదిరితే, కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కాగ్నిజెంట్ వారు హైదరాబాద్ లో నూతన క్యాంపస్ ఏర్పాటు చేయడం రికార్డు అని సీఎం అభినందించారు.శతాబ్దాల మనగడలో హైదరాబాద్ నేడు విశ్వనగరంగా ఎదిగిందని, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ గారి మద్దతుతో ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం నేదురుమల్లి గారు ఐటీ పార్కుకు శంకుస్థాపన చేసిన నేపథ్యమే హైదరాబాద్ ను ఐటీలో మేటిగా నిలబెట్టిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలోగానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాతగానీ పాలకులు హైదరాబాద్ విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టారని , ప్రస్తుత ప్రపంచ అవసరాల దృష్ట్యా తాము నిర్మిస్తోన్న ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళుతుందని సీఎం తెలిపారు.పెట్టుబడుల సాధన కోసం ఇటీవల చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలు విజయవంతం అయ్యాయని, ఒక్క అమెరికాలోనే సుమారు 31వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబట్టగలిగామని, తద్వారా దాదాపు 30వేల ఉద్యోగాలు వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా పెట్టుబడులు, ఒప్పందాల ప్రక్రియ కొనసాగుతుందని సీఎం అన్నారు. తెలంగాణకు మొత్తం మూడు వలయాలు ఉంటాయని, కోర్ అర్బన్ హైదరాబాద్ మొదటి వలయమైతే, రీజనల్ రింగ్ రోడ్డు వరకు ఉండే రెండోదైన సెమీ అర్బన్ వలయంలో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్స్, ఫ్యూచర్ సిటీ ఉంటాయని, ఇక మూడో వలయమైన రూరల్ తెలంగాణలోని గ్రామాలను ఆసియాలోనే ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఐటీ రంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని అన్నింటితో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని ఐటీ మంత్రి తెలిపారు. తెలంగాణ యువతలో నైపుణ్యాలు పెంచి గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ప్రజాప్రభుత్వం సరికొత్తగా ఏఐ సిటీని నిర్మిస్తోందని, సెప్టెంబర్ లో ప్రతిష్టాత్మక ఏఐ గ్లోబల్ సదస్సును కూడా నిర్వహిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**ప్రజా గొంతుక డెస్క్**

అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను విజయవంతంగా ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగిన పర్యటన పూర్తి చేసుకుని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా ఆయనకు విమానాశ్రయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఉన్నతస్థాయి అధికారుల బృందంతో సాగిన ఈ పర్యటన తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులే లక్ష్యంగా సాగింది. 50 కిపైగా రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు, ముఖాముఖి సమావేశాల్లో పాల్గొని పై ప్రణాళికలను సమగ్రంగా వివరించారు.

ముఖ్యంగా నెట్ జీరో సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, డేటా సెంటర్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు చెందిన కంపెనీలతో పాటు ఫార్మా, లైఫ్ సైన్సెస్, కాస్మటిక్స్, టెక్స్‌టైల్, ఎలక్ట్రిక్ వాహన రంగాలకు చెందిన అనేక కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు.

పెట్టుబడులకు తెలంగాణలో ఉన్న సానుకూలతలను వివరించారు. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రణాళికలను సోదాహరణగా సదస్సుల్లో వివరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యాలను తెలిపారు. ఈ పర్యటనలో పలు సంస్థలతో ఒప్పందాలు కుదరగా మరికొన్ని సంస్థలు పెట్టుబడులకు ఆసక్తిని వ్యక్తీకరించాయి.



# రోజూ 1.05 లక్షల మంది పేదలకు ఆహారం సరఫరా

**ప్రజా గొంతుక డెస్క్**

రాష్ట్రంలో ప్రారంభించే అన్న క్యాంటీన్లలో మూడు పూటలా కలిపి రోజూ 1.05 లక్షల మంది పేదలకు ఆహారం సరఫరా చేయనున్నారు. ఉదయం 35 వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేలు, రాత్రి మరో 35 వేల మందికి ఆహారం అందించనున్నారు. ఒక్కొక్కరి నుంచి పూటకు రూ.5 చొప్పున నామమాత్రపు ధర వసూలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గుడివాడలో మొదటి అన్న క్యాంటీన్ను ప్రారంభిస్తారు. మిగతా 99 క్యాంటీన్లను శుక్రవారం ఉదయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రారంభించనున్నారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి రానున్నాయి. 2014-2019 మధ్య తేడే.. ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీయే ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోనుంది. 203 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించాలని మొదట భావించినా భవన నిర్మాణ పనులు పూర్తి కానందున తొలి విడతలో 100 క్యాంటీ ప్రారంభిస్తున్నారు




# రాజకీయ నాయకులను ఎవరు నమ్మరు:కేప పాల్

**ప్రజా గొంతుక డెస్క్**

పది రోజుల పాటు విదేశాల్లో తిరిగి ఇవాళ ఖాళీ చేతులతో రేవంత్ రెడ్డి వచ్చారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్ పాటు ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు కానీ పెట్టుబడులు పెట్టాయా..? అమెరికాలో కొన్ని వేల కంపెనీలు ఉంటాయి.. ఒక్క కంపెనీ అయినా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందా..? అంటే లేదు.. కేవలం రేవంత్ రెడ్డి ఖాళీ చేతులతో తిరిగొచ్చారు అని కేఏ పాల్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రులందర్నీ తీసుకుపోతానని గతంలో రేవంత్ రెడ్డికి చెప్పాను. ఇప్పటికే సీఎంలతో అనేక మీటింగ్లు పెట్టాను. అమెజాన్, టెస్లా సీఈవోలను కలుద్దామని చెప్పాను. వారం రోజుల్లో ఆస్టిన్, డల్లాస్, న్యూయార్క్, లాస్ ఏంజెల్స్తో పాటు మరిన్ని నగరాలకు వెళ్లామన్నాను. మాట కూడా ఇచ్చాను. జనవరి నుంచి ఇప్పటి వరకు నాతో రాలేదు. ఇప్పుడు ఎన్ని ట్రిప్పులు వేసినా రాజకీయ నాయకులను ఎవరు నమ్మరు అని రేవంత్ రెడ్డికి ఇప్పుడు అర్థమైంది అని కేఏ పాల్ అన్నారు.



# తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ సంఘ్వీ

**ప్రజా గొంతుక డెస్క్**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ రాజ్యసభ కు ఎన్నికకానున్నారు.. తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న కె కేశవరావు తన రాజ్య సభ సభ్యత్వానికి ఇటీవల రాజీనామా చేశారు.. దీంతో ఈ స్థానానికి నిర్వహించే ఉప ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ నేడు నోటిపికేషన్ విడుదల చేసింది.. ఈ స్థానానికి సెప్టెంబర్ మూడో తేదిన అవసరమైతే ఎన్నిక జరుపుతారు.. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేడు తమ అభ్యర్థిని ప్రకటించింది.. సీనియర్ నేత అభిషేక్ సంఘ్వీకి అవకాశం కల్పించింది.ఆయన ఈ నెల 21వ తేది లోగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.. ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఉన్న బలం దృష్ట్యా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి.



## డాక్టరేట్ అవార్డుపొందిన ఉపాధ్యాయుడిని,సన్మానించి...

అభినందించిన,పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ...
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

మేజిక్ మరియు ఆర్ట్స్ యూనివర్సిటీ(ఫరీదాబాద్)న్యూఢిల్లీవారి,ఆధ్వర్యంలోఆదివారంజరిగిన సన్మాన కార్యక్రమంలో డాక్టరేట్ తో సత్కారం పొందిన జోగులాంబ గద్వాల జిల్లా (గద్వాల టౌన్)కుచెందినఉపాధ్యాయుడుడాక్టర్ఎం.ఎన్.విజయకుమార్,నుబుధవారంతమనివాసంలోవ ఎహబూబ్,నగర్,పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తమ నివాసంలో ఘనంగాసన్మానించి,అభినందించడం జరిగింద నీ,పార్లమెంటుసభ్యురాలుడీ.కే.అరుణమీడియాకు తెలియజేశారు.ఈ సందర్భంగా డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ, ఆజాదీకా అమృత్,మహోత్సవంలోభాగంగాహర్గర్,తిరంగాయొక్కప్రాముఖ్యతను మరియు జాతీయ సమైక్యతను జాతీయత భావాలను విద్యార్థుల్లో పెంపొందింపజేయాలని అందుకు ఉపాధ్యాయ లోకం కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరండీకేఅరుణఅందరికీ(78)వస్వాతంత్ర,దినోత్సవశు భాకాంక్షలుతెలియజేశారు. డాక్టరేట్తో సత్కారం పొందిన విజయ కుమార్ జాతీయ భాష అభివృద్ధి హిందీకి,హిందీ సాహిత్య రంగానికి చేసిన సేవను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కె బుడోకాన్ కరాటే మాస్టర్ కె. రవికుమార్ మరియు ఉపాధ్యాయురాలు జి. అంజలిదేవి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాల్ పెట్ విద్యార్థినీలు



గోపాల్ పెట్:- ఈనెల 16వ తేదీ నుండి నిజామాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్బాల్ పోటీలకు గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏడుగురు సెలెక్ట్ కావడం జరిగింది జిల్లాస్థాయిలో నిర్వహించిన సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది మా పాఠశాల నుండి ప్రణవి, మీనాక్షి, గీత, శిరీష, మాధవి, శైలజ, స్వరూప ఎంపిక కావడం జరిగింది ఎంపికైన క్రీడాకారులు వనపర్తి జిల్లా జట్టుకు ఆడడం జరుగుతుంది ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాకాంత్ జి సురేందర్ రెడ్డి పి.డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది

## సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నాగార్జునసాగర్// నియోజకవర్గం// నల్లగొండ జిల్లా





కేరళ రాష్ట్రంలోని వాయనాడు ప్రాంతంలో వచ్చిన వరదల వల్ల తీవ్రంగా ప్రాణ,ఆస్తి నష్టం సంబవించిందని,సీపీఎం జిల్లా కమిటీ శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ తెలిపారు.వరద బాధితుల సహాయార్థం సిపిఎం నిడమనూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించడం జరిగింది. మండలంలోని దుకాణదారులు,పౌరుల వద్ద నుండి విరాళాలు సేకరించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో విరాళాలను లెక్కించి, ఆ మొత్తాన్ని..రూ.13786/- లను పార్టీ జిల్లా కేంద్రానికి పంపించి, అక్కడి నుండి జిల్లావ్యాప్తంగా సేకరించిన మొత్తాన్ని కేరళ సీఎం సహాయ నిధికి పంపించనునట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, మెరుగు రాములు,తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న,బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్,బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రం లో తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామని, బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ లొ భారీ యాత్ర నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు.యువత దేశ భక్తి కలిగి ఉండాలి అనీ దేశానికి వ్యతిరేకంగా ఉన్నవారిని మన దేశంలో ఉండి పరాయి దేశానికి పొగిడే వారిని తరిమి కొట్టాలి అని పేర్కొనడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన దేశ విభజన గాయాల స్మారక దిన కార్యక్రమంలో పాల్గొని నాడు ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో,జిల్లా కార్యదర్శి వై. శ్రీధర్, మోద్ర కొమురయ్య,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,మైనార్ దేవుర్పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యదేశ్,శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్,బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్, మున్సిపాలిటీ అధ్యక్షులు వంశీ,నర్కుడ సర్పంచ్ సునీగంటి సిద్దులు, బిజెపి నాయకులు ఎలాగని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కతాల్ గూడ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వార్డు నివాసి కంచరకుంట్ల వెంకటరెడ్డి బూట్లు పంపిణీ చేయడం అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారుబుధవారం కతాల్ గూడ ప్రాథమిక పాఠశాలలో బూట్ల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాలల కు దీటుగా విద్యాబోధన తో పాటు యూనిఫామ్ దాతల సహకారంతో బెల్టు, టై ,బూట్లు ఇప్పించి పాఠశాలను ఆదర్శంగా నిలపడం అభినందనీయమని అన్నారు. వార్డు పరిధిలోని పెద్దలు తమ వంతు సహకారంగా పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు బూట్లు పంపిణీ దాత కంచరకుంట్ల వెంకటరెడ్డి రాణి దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,వార్డు పెద్దలు మాజీ సర్పంచ్ గుజ్జుల జనార్ధన్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి ,దండెంపల్లి సత్తయ్య, కంచర కుంట్ల వెంకట్ రెడ్డి,పజ్జూరి పరమేష్,పజ్జూరి సైదులు, దండెంపల్లి పరుశరామ్ బొడిగ జానయ్య,దాసరి ప్రశాంత్, దాసరి విజయ్, ఉపాధ్యాయులు చాంద్ బీ, ఆరోగ్యమ్మ ,రాణి ,సునీత తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి అక్షితకు అండగా నిలిచి పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన 4 సంవత్సరాల చిన్నారి చిటికెల అక్షిత తండ్రి చిటికెల శ్రీనివాసులుకూతురు,పుట్టుకతో మూగ అమ్మాయి ప్రస్తుతం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 15,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో చిన్నారి అక్షిత చదువుకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్,పిఏసిఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్,తుమ్మ రమేష్, కనుక వెంకటయ్య మల్లేష్ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, సిద్ధగోని నరేష్ , తుర్కలపల్లి గ్రామస్తులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, నాగరాజు, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన జర్నలిస్ట్ రమాపతిరావు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల లోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రామాజీపేట గ్రామానికి చెందిన పేషెంట్ కి అత్యవసరంగా చికిత్స నిమిత్తం ప్లేట్ లెట్స్ అవసరమని వైద్యుడు సూచించగా ఈ సమాచారం తెలుసుకున్న రామాజీపేట గ్రామానికి చెందిన రాయికల్ పట్టణ ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ రమాపతిరావు స్పందించి భారతి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది అత్యవసర సమయంలో పేషెంట్ ని ఆదుకున్న దుగ్యాల రమాపతిరావుని పేషెంట్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అభినందించారు.



## సత్యంకు ఏదో ఒక నామినేట్ పదవి ఇచ్చి మరింత సేవ చేసే భాగ్యం కల్పించండి



కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

సత్యం అంటేనే సేవ సేవఅంటేనే సత్యమన్న అని పేరు తెచ్చుకున్న వ్యక్తి మన,గుర్రం సత్యనారాయణ సత్యమన్న ఉమ్మడి,ఖమ్మం,జిల్లాలోగత,మూడు,సంవత్సరాలుగా ప్రతినెల,నిరుపేదలకు జి పి ఆర్ ట్రస్ట్ పేరుతో నిత్యవసర,సరుకులు సప్లై చేయడం జరుగుతున్నది అలాగే,జిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని,ప్రతి మారుమూల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు,నిర్వహిస్తుంటారు ఎవరైనా ఆపదలో ఉన్నారని,తెలిస్తే తనకు తోచినంత సహాయం చేయడంలో,ఏనాడు ఎనకాడ లేదు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో,ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా వెనకాడకుండా,ముందుండి నడుస్తున్న వ్యక్తి మన సత్యమన్న,కావున ఈ ప్రభుత్వం మన సత్యం అన్నకి ఏదైనా,ఒక నామినేట్ పదవి కట్టబెట్టి మరింత సేవ చేసే,భాగ్యం కల్పించాలని అదేవిధంగా మన ఖమ్మంపట్టణంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఎదురుగా,బ్రింద హాస్పిటల్ స్థాపించి నిరుపేదలకు ఉచిత,సేవలు చేస్తున్నారని కాంగ్రెస్ యువజన నాయకులుమంగీలాల్ చోహన్ తెలియజేసినారు

## ట్రాక్టర్ కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే వారిపైన కఠిన చర్యలు: -ఎస్ పి నల్లగొండ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రోడ్డు రవాణా ద్వారా ప్రయాణికుల సౌలబ్యం కొరకు ఎంతో ఖర్చు చేసి రోడ్లను వేసినారని వాటిని కాపాడులోవాల్సిన బాద్యత అందరి పైనా. ఉంటుందని కానీ వర్షాకాలం లో రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధం అవుతున్నారని అలా వరి నాట్లు వేసేందుకు పొలంను చదును చేయటానికి వెళ్ళే ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ కు కేజీ వీల్స్ ను అమర్చి రోడ్ల పైకి రావడంతో రోడ్లన్ని పూర్తిగా ద్వంసం అవుతున్నాయని గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లను పొలం వద్దకు చేరుకున్నాక కేజీ వీల్స్ భీగించాల్సి ఉన్నప్పటికి ట్రాక్టర్ యజమానులు ఇట్టి విషయాని ఖాతరు చేయకపోవటం తో రోడ్ల పై గుంతలు ఏర్పడుతున్నాయని వారు ప్రధాన రహదారికి పైకి వచ్చినప్పుడు, పంజరం చక్రాల వల్ల రహదారి అంచులను కోతకు గురి అవుతున్నాయని కావున పొలం నాటు చదును చేసే ట్రాక్టర్ యజమానులు,రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లను పొలం వద్దకు చేరుకున్నాకనే కేజీ వీల్స్ ను అమార్చుకోవాలని అలా కాకుండా ట్రాక్టర్ కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే వారిపైన కఠినమైన చర్యలతో పాటు వారి వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు. అలా వచ్చిన వారిపైన ప్రభుత్వ ఆస్తుల ద్వంసం ( పీ డి పి పి యాక్ట్1984) మరియు మోటారు వాహన చట్టం (యం వి యాక్ట్), ఐపీసీ చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని కావున జిల్లాలో ట్రాక్టార్ యజమానులు మరియు ట్రాక్టార్ డ్రైవర్లు ఇట్టి విషయాన్ని దృష్టి లో ఉంచుకుని భాద్యతాయుతంగా ఉండాలని జిల్లా యస్.పి హెచ్చరించారు.

## కొండా చరణ్ ఆధ్వర్యంలో సిడిపిఓ కు వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

చర్ల మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చర్ల సిడిపిఓ కార్యాలయంలోనిది కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు డివిజన్ నాయకుడు కొండ చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో కొండేవాయి బూర్గుపాడు కొరకట్పాడు ఆర్సిపురం కిష్టారం పాడు గొంపల్లి 1 రామాంజపురం జిపి పల్లి ఉప్పరగూడెం కొయ్యూరు ఆర్ కొత్తగూడెం ఒకటి కుదునురు ఒకటి పొడప గుంపు ఇలా 13 అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు లేరని అన్నారు దీని కారణంగా పిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఎలాగైనా పౌష్టికాహారం అందించాలని ఆలోచనతో మండల సంబంధిత అధికారులు ఎక్కడైతే టీచర్స్ లేరు ఆ అంగన్వాడి సమీపంలో ఉన్న మరొక అంగన్వాడి సెంటర్ కు పిల్లలను తల్లులను గర్భిణి స్త్రీలను బాలింతలను పంపించడం జరుగుతుంది దాని కారణంగా ఇప్పటికే నానా ఇబ్బందులు పడుతూ సెంటర్ ను నడుపుతున్న అంగన్వాడీ టీచర్లకు వర్కర్లకు అదనపు పని భారం అవుతుందని అన్నారు ఇది సరైన పద్ధతి కాదు అని అన్నారు ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ వేస్తామని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు కానీ నేటి వరకు కూడా ఆ హామీ నెరవేరలేదని అన్నారు హామీలతో సమస్యలు పరిష్కారం కావాలని తక్షణమే సమస్య యొక్క తీవ్రతను అర్థం చేసుకొని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ సమస్యపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులో ఉన్న అధికారికి వినతిపత్రం అందించడం జరిగింది.

## కన్నాల విద్యార్థులకు టీ షర్ట్స్ మరియు డ్రమ్స్ పంపిణీ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 14

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల మంథని మండలంలో విద్యార్థులకు టీషర్ట్స్ మరియు పాఠశాలకి డ్రమ్స్ పంపిణీ జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలమాసు, హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెంద్రి రమాదేవి - సురేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఈ పాఠశాలకు, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు సుమారు 60 మంది విద్యార్థులకు అవసరం అయినా స్కూల్ పేరుతో ప్రింట్ అయిన టీ షర్ట్ లు కన్నాళ్లకు చెందిన కావటి భూమయ్య కూతురు బోయిని స్వరూప-సమ్మయ్య (సింగపూర్) డొనేట్ చేశారు అలాగే పెంద్రు సుమంత్ రెడ్డి, గుడిసె కేవల్, ఉడుత శ్రీనివాస్, బుదారపు సతీష్ లు డ్రమ్స్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా కన్నాల పూర్వ విద్యార్థి కావటి సందీప్ , డా. దొమ్మటి రవి పి ఇ జడ్ పి హెచ్ ఎస్ ఎక్లాస్పూర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పొయిల రాజయ్య, తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏపీ రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్ లతో పాటు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. మధు, పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవాన్ని పండుగలగా జరుపుకోవాలి

బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో హార్ ఘర్ తిరంగ ర్యాలీ కార్యక్రమం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు మంచిర్యాల పట్టణంలో బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని యువకులు పెద్ద ఎత్తున జాతీయ జెండాలతో ఐ బి చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, రైల్వే స్టేషన్, ముఖరమ్ చౌరస్తా, శ్రీనివాస్ టాకీస్ మీదుగా ఓవర్ బ్రిడ్జి శిశు మందిర్ పాఠశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించినారు ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ప్రతి ఇంటి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని ఈ సందర్భంగా పిలుపినిచ్చారు.

## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యామిని స్టూడియోస్ ఆధ్వర్యంలో కళా సేవ పురస్కారం



2024 కు ఎంపికైన తెలంగాణ సచివాలయ ఉద్యోగి జరుప్లావత్ ప్రేమ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ యామిని స్టూడియోస్ సంయుక్తంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారి సేవలను గుర్తించి నిన్న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న కళా సేవ పురస్కారం అవార్డు కార్యక్రమంలో భాగంగా అవార్డు గ్రహీతలకు సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సినీ,గీత రచయిత సుద్దాల అశోక్ తేజ,ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న కూతురు వెన్నెల హాజరయ్యారు. ఒకవైపు తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూనే మరోక వైపు ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు హెల్పింగ్ హాండ్స్ చారిటీ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేస్తూ సచివాలయం పేరును నిలబెడుతూ పే బ్యాక్ టు సొసైటీ కాన్సెప్టుతో సామాజిక సేవ చేస్తున్న జరుప్లావత్ ప్రేమ్ ని కళా సేవ పురస్కారం 2024 అవార్డును సినీ,గీత రచయిత సుద్దాల అశోక్ తేజ, వెన్నెల చేతుల మీదుగా అందచేశారు. తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జరుప్లావత్ ప్రేమ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమాజంలో సేవ చేసే ఆలోచన కలగాలని గుర్తు చేశారు. ఈ అవార్డుతో మరింత సేవ చేయడానికి మరింత ముందుకు కొనసాగుతానని అన్నారు. కళా సేవ పురస్కారం 2024 ఎంపిక చేసినందుకు తెలంగాణ సచివాలయం సహా ఉద్యోగులు, తెలంగాణ వైద్యుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం.రాజీవ్,జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కత్రావత్ దశరథం నాయక్,గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పి.మల్లేష్ వివిధ ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# 600 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్

పార్టీ కదువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డిలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చివ్వెంల మండల పరిధిలోని మోదిన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి లు పార్టీ కదువా కాప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు మోది పురం నుండి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ పై భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ యువత ఉన్నత చదువులు చదివిన వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించాలని గుర్తు చేశారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. పార్టీలో పాత నాయకులను ఐక్యం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన సగర ప్రసాద్కు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కన్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, చీము వీరయ్య, చీమ సుధాకర్, భూక్య సైదా, పరిసయ్య, చిన్న వెంకన్న, శాంతి, నాగరాణి తో తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఎలిమినేటి అభినయ్ కు ఓటు వేసి గెలిపించాలి

ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఇతర పదవులకు ఎన్నికలు జరుగున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పోటీ చేస్తున్న సూర్యాపేట 15 వ వార్డు కౌన్సిలర్ యువ నాయకులు ఎలిమినేటి అభినయ్ కు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి కోరారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన యువజన కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ కి వెన్నెముక వంటిదని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు గా ఎన్ డి తివారీ, సంజయ్ గాంధీ వంటి నాయకులు పనిచేశారని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ తో విడదీయరాని అనుబంధం వుందని అన్నారు. 1978 లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వి. హనుమంతరావు, ఉపాధ్యక్షులు గా నారా చంద్రబాబు నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గా కెసిఆర్ పనిచేసిన సమయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి గా పనిచేశారని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ పట్ల నమ్మకం, విధేయత, సిద్ధాంతం పట్ల అవగాహన కలిగి వుంటారని అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు యూత్ కాంగ్రెస్ సభ్యులుగా చేరవచ్చని అన్నారు. యూత్ కాంగ్రెస్ లో వంద సభ్యత్వాలు చేర్పించిన వారికి యాక్టివ్ మెంబర్ గా గుర్తింపు ఇస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే సమయంలో యాక్టివ్ మెంబర్ లకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు యూత్ కాంగ్రెస్ కు ప్రాణం పోశారని అన్నారు. సోషల్ మీడియా లో పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్టీలో సభ్యత్వ నమోదు కోసం గ్రామాలలో విద్యావంతులు, మేధావులను కలవాలని, తటస్థంగా వుండేవారిని పార్టీ లో చేరేవిధంగా ప్రోత్సహించాలని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి యూత్ కాంగ్రెస్ కు ముప్పై వేల మందికి సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ ఆన్ లైన్ లో వుంటుందని చేరే వారి వివరాలతో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. సూర్యాపేట జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడ ఎలిమినేటి అభినయ్ కి మద్దతు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ బైరు శైలేందర్, అనంతుల యాదగిరి, బచ్చలకూరి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నెల్లుట్ల లింగస్వామి, గండూరి రమేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్రీస్తు సంఘం చర్చి జిల్లా పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ చైర్మన్ రెవరెండ్ మామిడి సామ్సన్, ఎన్నికల కమిటీ చైర్మన్ డాక్టర్ సాయిని జాకబ్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షులుగా బ్రదర్ మీసాల ప్రసాద్, ఉపాధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కాసర్ల శ్యాంసుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ కొత్తపల్లి అంద్రెయ్య, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ పి,ప్రసన్నకుమార్, సహాయ కార్యదర్శి బ్రదర్ మీసాల జ్యోతి బాబు, కోశాధికారి రెవరెండ్ పుల్లూరి దానియేల్, రెవరెండ్ గుంటూరు బాబురావు అధ్యక్షతన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పాస్టర్లంతా ఐక్యంగా ఉండి క్రీస్తు సంఘ అభివృద్ధికి పాటుపడి, పాస్టర్లు, క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి,మరియన్న, పి, సజీవ, యు, మత్తయ్య,పి, కొర్నెల్ పాల్, నిర్మల్ బాబు, సత్యప్రసాద్, స్థానిక సంఘ కాపరులు, సేవకురాల్లు, నాలుగు నియోజకవర్గాల పాస్టర్లు పాల్గొన్నారు



## గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి.



సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో శాంతియుతంగా నిర్వహిస్తున్నటువంటి దీక్షలు వారు మాట్లాడుతూ గత ప్రభుత్వము గెస్ట్ లెక్చరర్ లను విస్మరించిందని వారి న్యాయమైన సమస్యలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలని, ప్రభుత్వ కళాశాల బలోపితం కోసం అహర్నిశలుగా గెస్ట్ లెక్చరర్లు శ్రమిస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వము గెస్ట్ లెక్చరులకు రెన్యువల్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా వారి న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చదువు చెప్పే సారులే రోడ్డు పాలు అయితే విద్య వ్యవస్థ ఏమవుతుందో అధికారులకు తెలియదా తీరు ఉన్నదని తక్షణమే న్యాయ బద్ధమైనటువంటి సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి పేద పిల్లలకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల వీరు చేస్తున్న న్యాయ పోరాటానికి వెన్నంట ఉండి ప్రజా ఉద్యమాన్ని చేపడుతామని విస్తృతంగా ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కందికొండ గీత, సిపిఎం నాగర్ కర్నూల్ మండల కార్యదర్శి అశోక్, యూనియన్ రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్, అధ్యక్ష,అధ్యక్ష కార్యదర్శులు కావాలి కృష్ణ,రవీందర్ రెడ్డి,రామారావు భీమేష్, బాలరాజ్,కుర్మయ్య స్వర్ణలత,శివలీల, బాలకృష్ణ,సజాద్, శ్రీను,తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలిబీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో





రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు యదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్,బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ రాజేంద్రనగర్ బీజేపీ కన్సంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి పాల్గొన్నారు జాతీయ భావం పెంపొందించుకొని దేశభక్తులుగా మారితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశంపై ప్రేమ పెంచుకొని జాతీయవాదులుగా మారాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు యదేశ్,శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్,బీజేవైఎం మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్, మున్సిపాలిటీ అధ్యక్షులు వంశీ, శ్రీను యాదవ్ సిద్దులు, నర్సింగ్ సాయి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కొరకై వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలి కమిషనర్ యం. డి .మున్వర్ అలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// హాలియా//





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ తేదీ. 14. 08. 2024 నాడు స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారం ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు హాలియా మున్సిపాలిటీ యందు వివిధ షాపులలో మరియు బేకరీ షాపులలో కిరాణ ఇతర షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న షాపుల యందు తనిఖీలు నిర్వహించి 13 వేల రూపాయలు జరిమానాలు విధించిన మున్సిపల్ కమిషనర్ ఎం.డి మున్వర్ అలీ ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఓ .శ్రీధర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ జెండా పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి



జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యత
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన నివాసంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట లోని తమ నివాసంలో సంకినేని వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, సీనియర్ నాయకులు చల్లమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి,అబీద్, వెన్న శశిధర్ రెడ్డి, రంగినేని లక్ష్మణరావు, సంధ్యాల సైదులు, పంతంగి సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు మధ్యలో పెద్దగుంట

రాకపోకలు బంద్
వలిగొండ ఆగస్టు 14 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలంలోని గురునాథ్ పల్లి పోయే రహదారి కల్వర్టుపై పెద్ద గుంట పడడంతో రాకపోకలు బంద్ అయినాయని అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రాకపోకలు వచ్చేలా ప్రయత్నం చేయాలని ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్క స్వామి ప్రజా గొంతుక. ప్రతినిధితో మాట్లాడుతూ రాత్రి వేళలో వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఏదైనా ప్రమాదాలు జరగక ముందే ముందుగా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం అధికారులు చొరవ చూపి. ఆలస్యం జరగకుండా మరమ్మతులు చేపట్టాలని ఆయన అన్నారు

## చర్ల మండల తాసిల్దార్ కి వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ప్రజలు గత కొంతకాలంగా కురిసిన భారీ వర్షాల మూలంగా పంచాయతీ సెక్రటరీలు సరిగా లేక స్వచ్ఛతనం లేక బ్లీచింగ్ పౌడర్ చల్లకపోగా పూర్తిగా ఏజెన్సీ చర్ల మండలమైన గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో తీవ్రమైన నొప్పులతో ప్రజలు మంచాన పడి ఉన్నారని కదలలేని పరిస్థితిలో ఉన్నారని ఆస్పత్రికి వచ్చే పరిస్థితి కూడా లేదని వారికి తక్షణమే వైద్య సౌకర్యం కల్పించాలని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. మండలంలో ఉన్న ప్రధాన ఆసుపత్రిలో డాక్టర్లను స్టాఫ్ నర్సు సిబ్బందిని మంచినీటి సౌకర్యాన్ని స్కానింగ్ మెడికల్ షాపుల్ని ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్,తరుపున చర్ల తహసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఐటిడిఏ కూడా జోక్యం చేసుకొని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సాంస్కృతికంగా వెనకబడినటువంటి చర్ల మండలం పై దృష్టి సారించాలని రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఎక్కువ మంది ఉన్నారని ఆ ప్రజలకు వైద్యం గురించి తెలియదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి అన్యం పుణ్యం తెలవని ప్రజలు వారిని చైతన్యపరిచి వైద్య సౌకర్యాలని సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకుడు కారం సురేష్ పిడిఎస్యు మండలనాయకుడు ఇరుప రాజేష్. శ్యాంసుందర్.కృష్ణ.తదితరులు పాల్గొన్నారు

## రక్త పరీక్ష పేరుతో పేద ప్రజలకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని ఆపాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం

చర్ల మండలంలో కామ్రేడ్ డీవీకే భవన్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ చర్ల మండలం కమిటీ సమావేశం కామ్రేడ్ పూజారి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో నీ ప్రభుత్వ ఆస్పత్రిలోనీ పాడైపోయిన రక్త పరీక్ష కేంద్రాలు బాగు చేసి పనిలో పెట్టాలని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్నది వర్షాకాలం వరదల సమయం ఇలాంటి పరిస్థితుల్లో అనివార్యంగా గ్రామాలు అపరిశుభ్రంగా ఉంటాయని దాని కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి విష జ్వరాలు కూడా ప్రజలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యల పట్ల పేద ప్రజలకు వైద్యాన్ని అందించడం పట్ల వైద్యాధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన ఈక్విప్మెంట్ లేక సరిపడా వైద్య సిబ్బంది లేక ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందరిని ద్రాక్షగా మిగిలిపోయిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చర్ల సత్యనారాయణపురం కొయ్యూరు ఆసుపత్రుల్లో రక్త పరీక్ష పరికరాలు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల పేద ప్రజలు ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను నడుపుతున్న వారు పేదలని దృష్టిలో ఉంచుకొని రక్త పరీక్షలు చేయడానికి తీసుకుంటున్న ఫీజులను తగ్గించాలని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయకుండా ఉన్న రక్త పరీక్ష పరికరాలను బాగు చేసి పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాచకొండ శ్రీనివాస్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ సీనియర్ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ , గండూరి రమేష్, యలగందుల సాయినేత, ఇస్రార్, మల్సూరు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ రంగి మహాదేవ్ జ్ఞాపకార్థం



ఎక్లాస్పూర్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం
ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 14

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎక్లాస్పూర్ మంథని మండలంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి మరియు బోనాల రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని చెందిన డాక్టర్ రంగి మహదేవ్ భార్య సీతమ్మ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఈ పాఠశాలకు, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు సుమారు 50 మంది విద్యార్థులకు అవసరం అయినా నోట్ బుక్స్ మంథని కి చెందిన రంగి మహదేవ్ కొడుకులు -కోడండ్లు రంగి అనిల్ కుమార్-అమిత శ్రీనివాస్-స్వప్న డొనేట్ చేశారు అలాగే నోట్బుక్స్ డొనేట్ చేసినందుకు రంగి మహదేవ్ భార్య సీతమ్మకు యజమాన్యం చిరు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమాదేవి, మంజుల, రాణి, రాజశేఖర్, అనిత లతో పాటు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. బోనాల రవీందర్, పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశీ పెట్టుబడులతో పది లక్షల ఉద్యోగాల్లు

కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- విదేశీ పెట్టుబడులతో పది లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చే ఛాన్స్ ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు రావడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఫ్యూచర్ తెలంగాణ పేరిట తమ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించే దిశగా చొరవ చూపుతుందన్నారు. మరోవైపు సీఎం స్పెషల్ ఫోకస్ తో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారని, దీని వలన రాష్ట్రంలోని యువతలో నైపుణ్యం పెరుగుతుందన్నారు.సీఎం అమెరికా పర్యటనతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ 42 వేల ఉద్యోగాలను తీసుకు వస్తానని హామీ ఇచ్చారని, కానీ కనీసం నలుగురికి కూడా తీసుకురాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బిడ్డల ఆకలి విలువ తెలుసునని, అందుకే ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. సీఎం యూఎస్ పర్యటనపై బీఆర్ఎస్ నేతల బలుపు మాటలు బంద్ చేయాలని, లేదంటే తగిన స్థాయిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ హెచ్చరించారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

ఏటూరునాగారం// ప్రజా గొంతుక // ఆగష్టు (14): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా , ఏటూరునాగారం మండలం , రామన్నగూడెం గ్రామానికి చెందిన బందెల రవి గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తుల మరియు మూత్రాపిండాల సమస్యతో బాధపడుతున్నాడు. చాలా రోజుల నుండి మందులు వాడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి వెళ్లి టెస్టులు చేయించుకోగా కిడ్నీలు మరియు ఊపిరితిత్తులు డ్యామేజ్ అయ్యాయని డాక్టర్లు చెప్పారు. రవికి ముగ్గురు చిన్న పిల్లలు. రవి కుటుంబం కూలి చేసుకొని బ్రతికే కుటుంబం. కావున దయతో పెద్ద మనసు చేసుకొని రవి ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహాయం చేయగలరని భార్య ముగ్గురు పిల్లలు వేడుకోగా వరంగల్ కు చెందిన యువ నేతాజీ ఫౌండేషన్ కీలక సభ్యుడు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ ఆధ్వర్యంలో తన వాట్సాప్ ద్వారా 8,500 /- రూపాయలు దాతల సహకారంతో సేకరించడం జరిగింది. సేకరించిన మొత్తం అమౌంట్ ను హనుమకొండ లోని ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న బాధితుడి భార్యకు అందజేయడం జరిగింది. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ గార్లు పాల్గొనడం జరిగింది.



## తహసిల్దారును సన్మానించిన రేషన్ డీలర్ ల అసోసియేషన్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మండల నూతన తహసిల్దార్ గా ఇటీవల రమేష్ బాబు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు . బుధవారం పట్టణ, రూరల్ రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షు లు మొలుగూరి మొగిలి, పంజాల లింగమూర్తి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను శా లువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాజకుమారి, ఉమాదేవి, కే పద్మ ,రాజమణి, ప్రభాకర్, శ్రీదేవి, సరళ, జయలక్ష్మి ,సమ్మయ్య ,మొగిలి, రాజు, అయిత దయాకర్ ,సుప్రియ, వెంకటేశ్వర్లు, రమాదేవి, మీర్జా మోయిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అండగా ఉంటా.

పిల్లల్లో మనో స్థైర్యాన్ని,ఆత్మస్థైర్యాన్ని నింపడానికి ఇక్కడికి వచ్చా.మొట్టమొదటి సారిగా అనాథశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. సాయి మానసిక దివ్యాంగుల పాఠశాల సిబ్బందిని, దాతలుగా వ్యవహరిస్తున్న వారిని అభినందిస్తున్నా. ప్రభుత్వంతో మాట్లాడి సహకారం అందేలా చూస్తా.

పుట్టినరోజు వేడుకల పట్ల భావోద్వేగానికి లోనైన ప్రణవ్.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:





అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా పిల్లలు అల్లరి చేస్తే మనం విసుక్కుంటామని,అలాంటిది దివ్యాంగులైన పిల్లలకు విద్య నేర్పడం,కోచింగ్ ఇవ్వడం అనేది మామూలు విషయం కాదని దాన్ని నిర్వహిస్తున్న,శిక్షణ ఇస్తున్న సిబ్బంది గొప్ప మనసు గల వారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డులో గల సాయి మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాలను ఆయన సందర్శించారు.పాఠశాలలో నూతనంగా నిర్మించినటువంటి వంటగదిని,పాఠశాలలో మరమ్మత్తు చేసిన ఇతర వాటిని ఆయన ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.గురువారం ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేయడం పట్ల ప్రణవ బాబు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి కావలసిన సహాయాన్ని అందేలా చూస్తానని తెలిపారు.అంతేకాకుండా ఇలాంటి పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి బుచ్చి రాములు ఆ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అనే ప్రత్యేకంగా అభినందించారు.ఈ పాఠశాలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న దాతను కొనియాడారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగుల పాఠశాలల పట్ల ప్రతి నెల వారికి సమయానికి జీత భత్యాలు అందేలా చూస్థానని అన్నారు.గతంలో మాజీ ఎంపీ స్వర్గీయ రాజేశ్వర్ రావు ఈ పాఠశాల కోసం ప్రభుత్వంతో మాట్లాడి 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారని,పాఠశాల నిర్మాణం కోసం కృషి చేశారని,వొడితల కుటుంబం అంటే మంచితనానికి మారుపేరని పాఠశాల నిర్వాహకులు కొనియాడారు.మన మధ్య మాజీ రాజ్య సభ్యులు స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు మన మధ్య లేకపోయినా ఆయన మనువడు రాజకీయ వారసుడిగా ప్రణవ్ బాబు ఆయనలో చూసుకుంటున్నమని అన్నారు.

## విధులను బహిష్కరిస్తున్నట్లు విద్యాధికారి కి వినతిపత్రం అందించిన అతిథి అధ్యాపకులు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత తొమ్మిదిసంవత్సరాలుగా అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి ఈ విద్యా సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి రెన్యువల్‌రాకపోవడంతో పాటు ఎలాంటి సమాచారం లేనందువల్ల అతిథి అధ్యాపకుల రాష్ట్ర సంఘంపిలుపుమేరకు వారి యొక్క విధులను బహిష్కరిస్తున్నట్లు అతిథి అధ్యాపకులు జనగామ జిల్లా విద్యాధికారి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సమస్యలను పరిష్కరించి మమ్ములను ఆదుకోగలరని,పై సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదయ్య,రణధీర్, శ్రీనివాస్,సిందుజ,స్రవంతి,సభిత,రాజు సత్యనారాయణ,మమత,వసంత తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :**




ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు . ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్ లు అందజేశారు. ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీలు చేపట్టాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు తాము గత 11 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్నామని తమకు ఇప్పటివరకు బదిలీలు గాని ప్రమోషన్లు గాని ఇవ్వలేదని వారు వాపోయారు బదిలీలతోపాటు 010 ద్వారా వేతనాలు చెల్లించడం ప్రమోషన్లు ఇవ్వడం కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్వర్ పాషా కే రవి తిరుపతిరెడ్డి సూర్య భగవాన్ భాగ్యలక్ష్మి సంధ్యారాణి తిరుపతి భవాని అజీమ్ అమీన్ శంషాద్దీన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నిర్మల జగ్గారెడ్డి కలిసిన కర్క నాగరాజు



ప్రజా గొంతుక హైదరాబాద్

ఇటీవల తెలంగాణా స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ని బషీర్ బాగ్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి,హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి కర్క నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ నిర్మల జగ్గారెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పోలేపల్లి శ్రీకాంత్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ మాస బోనాలు



మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (14): శ్రావణ మాసం సందర్భంగా మండల%శీ% లోని అన్ని గ్రామలలోని పురుషులు మహిళలు అందరు కలసి బోనాల పండగను ఘనంగా జరుపుకుంటున్నారు.మంగపేట మండల కేంద్రంలోని పొద్మూరు, మంగపేట పద్మశాలి వాడ, గంపోనిగూడెం, బానారివాడ కాలనీలకు చెందిన చిన్న పెద్ద మహిళలు అందరు కలసి గురువారం రోజున బోనాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివ సత్తుల ఆట పాటలు ప్రజలను అలరించాయి. మండల కేంద్రం బస్టాండ్ చౌరస్తా నుండి బొడ్రాయి వరకు బోనాలతో ఊరేంగింపుగా వెళ్లిన మహిళలు శివాలయం నుండి ముత్యాలమ్మ, పోశమ్మ ఆలయాలకు చేరి గోదావరి జాలలతో నూటొక్క బిందెలతో గ్రామ దేవతలకు అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో శివసత్తు సంఘం మండల అద్యక్షుడు మానుపెల్లి వేణు, హరీష్, మహిళలు అందరు పాల్గొన్నారు

# అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన భాధ్యత

మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు
బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో సామూహిక జనగణమన గీతాలాపన
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన భాధ్యత అని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు.బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులు మరియు యువతీ యువకులతో సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలకు భారతజాతి మొత్తం సిద్ధమైనదని,ఈ వేడుకలను ప్రతి భారత పౌరుడు ఉత్సహంగా జరుపుకోవాలని పల్లె నుండి పట్నం వరకు సంబురాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా భరతమాత బానిస సంకెళ్లు తెంచడానికి నేతాజీ - షాహిద్ భగత్ సింగ్ - చంద్రశేఖర్ ఆజాద్ వంటి వీరయోధులు ఉరి కొయ్యలను ముద్దాడారాని అన్నారు.వారిని మరియు వారి యొక్క త్యాగాలను నిరంతరం తల్చుకోవడం వారిని స్మరించుకోవడం మనయొక్క బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవం రోజు తమ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి సెల్ఫీలు తీసుకొని సామజిక మధ్యమాల్లో పంచుకోవాలని మరియు జాతి కోసం ప్రాణాలు అర్పించిన స్వతంత్ర సమరయోధులను పుష్పాంజలి ఘటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్,మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా,ఉడుగుల రమేష్,పవన్ శర్మ,నాయకులు పాల్గొన్నారు

# బీజేవైఎమ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఐ డి పి ఎల్ చౌరస్తా నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు కాలేజీల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ జండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఒక్కంటి దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్, జిల్లా కార్యదర్శి జూల సందీప్, అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి, నాగదీప్ గౌడ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, క్రాంతి యాదవ్, సాయి ప్రకాష్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.పలు డివిజన్ల బీజేపీ అధ్యక్షులు పత్తి సతీష్, సాయినాథ్ నేత, కంది శ్రీరాములు మున్సిపల్ అధ్యక్షులు గారు కౌన్సిలర్ కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా అధికార ప్రతినిధి నల్ల జయశంకర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి అతిథులు గా జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అరకాల సుధా, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు కట్టా కుమార్, జిల్లా కార్యదర్శులు భరత సింహారెడ్డి, కేశవ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, కో కన్వీనర్ భాను ప్రసాద్ గౌడ్,కురుమూర్తి, సాయి జైవంత్, వసుంధర, బాబి నీల, లక్ష్మి, వాణి, సుజాత, రచ్చ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాలను పంపిణీ చేసిన



బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్ గుప్త
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 14 ప్రజా గొంతుక.ప్రతినిధి

బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్ ఆద్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో 50 జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు జరగబోయే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి ఈ జెండా పండుగను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని అన్నారు స్వాతంత్ర సమరయోధులు స్వాతంత్రం కోసం చేసిన త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దంతురి అరుణ్ పాతకోట నరేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్ మైసోళ్ళ రమేష్ మైసోళ మత్స్యగిరి కీర్తి వెంకటేశం ఎర్రబోలు జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకి ఆర్ధిక సహాయం అందజేసిన యువత చేయూత సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి
:



యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 28 మంది గ్రూపు సభ్యులుగా ఏర్పడటం జరిగింది మంగళవారం బుసిపాక అంజయ్య మరణించడంతో ఆ కుటుంబానికి యువత చేయూత సభ్యుల ఆధ్వర్యంలో 10000 /- వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించడం జరిగింది.అలాగే ఇటీవలే నిరంజనమ్మ మరణించడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో యువత చేయూత సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఏటి కృష్ణ, నూకం వెంకటేష్ బొల్లె శైలేష్,పున్న దినేష్,రమేష్,శ్రీపతిరావు,ప్రవీణ్, ఖయ్యూం,చింతపల్లి నరేష్, పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం అత్యంత దారుణం

కామాంధుడు కృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలిఅబార్షన్ చేసిన రంజిత్ కుమార్ పై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలిదళిత నాయకుడు ఎర్రోళ్ల జగన్
రంగా రెడ్డి జిల్లా బ్యూరో /ఆగస్టు 14(ప్రజా గొంతుక )



అభం శుభం తెలియని ఓ గిరిజన బాలికను మోసం చేసి గర్భవతిని చేసిన కామాంధుడు కృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలని దళిత నాయకుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. గర్భం చేయడమే కాకుండా అబార్షన్ చేయించి ప్రాణాపాయస్థితికి తీసుకెళ్లడం అత్యంత దారుణం అన్నారు. అబార్షన్ చేసిన కొత్తూరు డాక్టర్ రంజిత్ కుమార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకుదెరువు కోసం కూలి నాలి చేసుకొనే ఒక మైనర్ బాలికను లోబరుచుకొని అత్యాచారం చేయడం దుర్మార్గమని వాపోయారు. ఇలాంటి వారిని సభ్య సమాసం క్షమించకూడదని చెప్పారు. వీరిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

# బాచుపల్లి ఎర్రకుంట చెరువును పరిశీలన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి....

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన ,భూసేకరణ, పెండింగ్ ధరణి సమస్యలు , వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ తో కలిసి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ , మండలంలోవరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని, సంబంధిత రైతులు కలెక్టర్ వద్దకు ఆర్బిట్రేషన్ వచ్చే విధంగా చూడాలని, భూ సేకరణ పూర్తిచేసిన భూమిని వెంటనే జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద అదనపు కలెక్టర్, ఆర్డీఓ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మంథని మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గం, పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

నియోజకవర్గ అధ్యక్షులుగా జలగం డేవిడ్ రాజు, పట్టణ అధ్యక్షులుగా కేశవరపు కరుణాకర్ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సూర్యాపేట చంద్రన్న కుంట ఏజీ చర్చ్ ( అగాపై చర్చ్) లో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గం, పట్టణ, పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకైనట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గం నూతన కమిటీకమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సిల్వి, చీఫ్ అడ్వైజర్ రెవరెండ్ డాక్టర్ జోహార్ పాల్, బ్రదర్ జె వనిల్ కుమార్, గౌరవ సలహాదారులు ఫాదర్ అలగ్జాండర్ బ్రదర్ పేరాల రాజరత్నం, పూజర్ల ఏసురత్నం, దేవరపల్లి రమేష్, అధ్యక్షులు గా రెవరెండ్ జలగం డేవిడ్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోక ఏసురత్నం, వైస్ ప్రెసిడెంట్ జలగం పీటర్ బాబు, ప్రధాన కార్యదర్శి సాలోమోన్ లింగ నాయక్, సహాయ కార్యదర్శి నిమ్మన గొంటి జీవరత్నం, కోశాధికారి గంటే పంగు ఇమ్మానియేల్, మీడియా కన్వీనర్ కందుకూరి ఏసు రాజు, సభల కన్వీనర్ దారావత్ రవీందర్ నాయక్, కో కన్వీనర్ దుబ్బ రాజరత్నం, మీడియాకు కో కన్వీనర్ కలకుట్ల పౌలు, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ నిమ్మలగుంటి ఏలియా శ్యాం ప్రసాద్, నూతన పట్టణ కమిటీ కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కొత్తపల్లి సెల్వి, సలహాదారులు రెంమిడాల రూబెన్,పట్టణ అధ్యక్షులు కేశవరపు కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరు ఎజ్రా, ఉపాధ్యక్షులు బొడ్డు మత్తయి, ప్రధాన కార్యదర్శి ఆర్, సర్జన్ రాజు, సహాయ కార్యదర్శి ఎల్, ప్రేమ్ కుమార్, కోశాధికారి జె, వై, వి, రమేష్ బాబు, సభల కన్వీనర్ కర్నే మని దాస్, కో కన్వీనర్ మచ్చ ఏసు పాదం, మీడియా కన్వీనర్ జై, ప్రసన్నకుమార్, నెంబర్ దుర్గాప్రసాద్,నూతనంగా ఎన్నికైన నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు డేవిడ్ రాజ్ కరుణాకర్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా కమిటీ పెద్దలకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసినారు క్రైస్తవుల కోసం సంఘాల కోసం క్రైస్తవ అభివృద్ధి కోసం కట్టుబడి కష్టపడి పనిచేస్తామని నియోజకవర్గం, పట్టణంలో ఉన్నటువంటి దైవ సేవకుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కాసర్ల శ్రావణ్ కుమార్, ముఖ్య సలహాదారి కొత్తపల్లి సిల్వి, సలహాదారులు ధరావత్ లాజర్ నాయక్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జై, సుదర్శన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి, దేవిద్రాజు, వైస్ ప్రెసిడెంట్ రెమిడాల ప్రకాష్ ప్రధాన కార్యదర్శి కె, సైమన్, మీడియా కన్వీనర్ జై, జై సామెల్సన్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి, సాలోమోన్ రాజ్, పెన్ పహాడ్ అధ్యక్షులు పేరాల రాజరత్నం, ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ కోట సామ్సన్, కోట యోహాను, పాస్టర్ జార్జి దామర్ల జోసెఫ్, మచ్చ రాబర్ట్, సిహెచ్, అబ్రహం, నగేష్, పవన్, రమేష్, చిరంజీవి, బాలాజీ, సూర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి గ్రామాలలో దోమలు నివారణకి బ్లీచింగ్ పౌడర్,పాగింగ్ చర్యలు చేపట్టాలి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి పారిశుద్ధ్య వైద్య సమస్యలు పరిష్కరించి
పి వై ఎల్,పి ఓ డబ్ల్యు డిమాండ్
ప్రజా గొంతుక ఆగస్టు 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలంలో ముకమామిడి గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్,ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రెండు సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పి వై ఎల్,పి ఓ డబ్ల్యు పాల్వంచ డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం లో సీజనల్ వ్యాధులు అరికట్టాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమస్యలతో కూడిన వినతి పత్రం డాక్టర్లకు అందజేయాలని నిర్ణయించడం జరిగింది.పాల్వంచ డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని మండలాలలో ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయాలని పాల్వంచ డివిజన్ కమిటీలు నిర్ణయించడం జరిగింది.ములకలపల్లి,అశ్వరావుపేట,అన్నపరెడ్డిపల్లి మరియు పాల్వంచ మండలాలలో ఆగస్టు 16 వ తారీఖున వినతి పత్రాలు ఇవ్వాలని.దమ్మపేట మండలాంలో ఆగస్టు 20 వ తారీకు న సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేయలనీ ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం పాల్వంచ డివిజన్ కమిటీలు ఉమ్మడిగా నిర్ణయించడం జరిగింది.ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,పిఓడబ్ల్యు పాల్వంచ డివిజన్ కార్యదర్శి నూపా సరోజిని మాట్లాడుతూ.ప్రతి ఏటా వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు అవస్థలు పడుతున్న గాని అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడం దుర్మార్గమని.గ్రామాలలో దోమలు నివారణకు బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చర్యలు చేపట్టాలని గ్రామాలలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని,వీధులన్నిటినీ శుభ్రపరచాలని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని ముఖ్యంగా ములకలపల్లి అన్నపరెడ్డిపల్లి చంద్రగుండ దమ్మపేట అశ్వరావుపేట మండలాలలో పూర్తిగా ఏజెన్సీ గ్రామాలు కావడం ప్రతి గ్రామములో అనేక కుటుంబాలు డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి సీజనల్ జ్వరాల బారినపడి ఉన్నారని ఏజెన్సీ గ్రామాలు పూర్తిగా విషరాలతో అస్తవ్యస్తంగా మారాయని ఏజెన్సీ గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసి విష జ్వరాలకు దారితీస్తుందని వీటిని తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు,వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని.అన్ని ఏజెన్సీ గ్రామాలలో విద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఏజెన్సీ గ్రామాలలో రోగులకు వైద్యం అందించాల డిమాండ్ చేశారు.వైద్య,పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్.అశ్వరావుపేట నియోజకవర్గంలో అన్ని మండలాలలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు,ఆస్పటల్స్ రోగాలకు నిలయంగా మారాయాన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను శుభ్రపరిచి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు కుంజా అర్జున్ డివిజన్ నాయకులు పద్దం లక్ష్మణరావు బాడిసా లక్ష్మణరావు కురసం ముఖేష్ నీలం భాస్కర్ పిఓడబ్ల్యు నాయకురాలు వగ్గేల పద్మ మడకం విజయ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లపై అవగాహన నిర్వహించిన...



బ్యాంక్ మేనేజర్ యార్లగడ్డ మధుబాబు
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం పోత్కపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మధుబాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ,, మొబైల్ కు ఓటిపి వస్తే ఎవరికి చెప్పకూడదని అపరిచితుని వల్ల ఫోన్ కాల్ వచ్చినా ఎలాంటి సమాచారం అందించవద్దని అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,తెలిపారు ఈ కార్యక్రమంలోమేనేజర్ మధుబాబు. మరియు సబ్ మేనేజర్ శివ, ఫిల్డ్ ఆఫీసర్ ఖేమ్ చంద్, మరియు బ్యాంక్ సిబ్బంది. బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కీ.శే.తాటికంటి భూమయ్య చూపు సజీవం.

నేత్రదానంతో ఇద్దరికి చూపు... అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...
నేత్రాలను సేకరించిన ఎల్ వి పి వరంగల్ టెక్నీషియన్ నరేందర్.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం ,మోతుకుల గూడెం నివాసి అయిన తాటికంటి భూమయ్య (68) 13.08.24 రోజు మృతిచెందడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి , కుమారుడు కోడలు తాటికంటి అశోక్ -శ్యామల లకు, కూతుర్లు అల్లుండ్లు,,నాంపెల్లి రమ-సుమన్,ఇజ్జగిరి శిరీష-అనీల్ లకు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,తాటికంటి మల్లేశం ,ఇజ్జగిరి సాంబయ్య-కనకయ్య

సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## హాస్టల్స్ లో నాణ్యమైన భోజనం అందించాలి

100% హాజరు మెయిన్టన్ చేయండిహాస్టల్ నిర్వహణ పటిష్టంగా
ఉండాలి పనితీరు బాగుండాలి హాస్టల్స్ ని ఆకస్మికంగా తనిఖీ చేస్తా
హాస్టల్ వార్డెన్స్ తో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, హాజరుశాతం పెంచాలని, నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్సును మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. హైదరాబాదులోని తన నివాసంలో ఎమ్మెల్యేని కలవడానికి వచ్చిన హాస్టల్ వార్డెన్స్ ని వసతి గృహాల పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.హాస్టల్స్ లలో ఉండే విద్యార్థుల సంఖ్య రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.వసతి గృహాలలో దోమలు రాకుండా, లేకుండా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలని పటిష్ట పరుస్తామని, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు అందిస్తామని, వాటికి అనుగుణంగా హాస్టల్ అధికారులు పనిచేయాలని కోరారు.హాస్టల్ వార్డెన్లు పనితీరు మెరుగుపరచుకోవాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో తరచూ తనిఖీ చేస్తా అని అన్నారు.



# మునుగోడు ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వరుసగా అభివృద్ధి సమీక్షలు

నిన్న మర్రిగూడెం, ఈరోజు సంస్థాన్ నారాయణపురం మండలం నాయకులతో సమీక్ష ఇప్పటికే సాగునీరు తాగునీరు రోడ్లు, విద్యుత్తు విద్య వైద్యంపై సమీక్షలు గ్రామ స్థాయి నుండి అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి పై స్థాయి వరకు అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడులో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై రోడ్ మ్యాప్ రెడీ చేస్తున్నామన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే క్షేత్రస్థాయి నుండి టీం వర్క్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని కమిటీలలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తూ ఇవే కమిటీల ద్వారా బెల్ట్ షాపుల నిర్మూలన, గంజాయి నిర్మూలన తో పాటు అభివృద్ధికి బాటలు వేయాలని దిశా నిర్దేశం చేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే సాగునీరు,త్రాగునీరు, విద్య, వైద్యం విద్యుత్, రోడ్లు మరియు భవనాలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి చేయాల్సిన పనుల నివేదికలు తెప్పించుకున్నారు.ఆ నివేదికలకు అనుగుణంగా నిధుల మంజూరుకు ఈరోజు రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తో సమావేశమయ్యారు. నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయాలని కోరారు.మరోవైపు మండలాల వారీగా ముఖ్య నాయకులను పిలిపించుకుని మండలంలో ఆయా గ్రామాల వారీగా చేయాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష చేస్తున్నారు.దాంట్లో భాగంగానే హైదరాబాదులోని తన నివాసంలో నిన్న మర్రిగూడ మండల నాయకులతో, ఈరోజు సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకులతో సమీక్షలు నిర్వహించారు.ఈ సమీక్షలో గ్రామాలలో రోడ్ల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, సాగునీరు, త్రాగునీరు, విద్య వైద్యానికి సంబంధించిన విషయాలపై కూలంకషంగా చర్చించి, అభివృద్ధి పనుల రోడ్ మ్యాప్ ను రెడీ చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుండి పై స్థాయి వరకు ఒక టీం వర్క్ గా బావించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, అధ్యాపక బృందం ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. కళాశాలను, కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కళాశాలలోని కొన్ని గదులు వర్షానికి కురుస్తున్నాయని, కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, ఇంకా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా... కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి, కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యేకు, బాలికల వసతి గృహము ఏర్పాటు చేయాలని, బస్సు సర్వీసు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని విద్యార్థులు వివరించారు. దీంతో ఐటీడీఏ పిఓ తో, బస్సు డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా వృత్తి వృత్తిపరంగా తాను డాక్టర్ ను అని విద్యార్థినీ, విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెల్లం సీతమ్మ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం వినియోగించాలి...

ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలోని కల్లుగీత కార్మికులు ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాన్ని వినియోగించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి పెద్దపెల్లి మండలంలోని పెద్ద కాలువల గ్రామంలో గీత కార్మికులకు , గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.అనిల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాక్ మౌంటెన్ నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కలుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని , దీని వినియోగం విధానం మెలుకువులను నేర్పించడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా వారి వృత్తిని కొనసాగించేందుకు అవగాహన కల్పిస్తున్నామని, కాటమయ్య రక్షణ కవచం సురక్షిత పరికరం అని, దీని వల్ల చెట్టు ఎక్కే వారికి ప్రమాదం తగ్గుతుందని, సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ రోజు మొత్తం 35 మంది గీత కార్మికులకు శిక్షణ అందించామని, ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపించిన గీత కార్మికులకు అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఎం. శిరీష, ఎస్ఐ లు జీవన్ రెడ్డి, పావని కానిస్టేబుల్ లు సంతోష్ కృష్ణ, వనిత ,దిలీప్ పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొమురయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## శివన్నగూడలో ఏసిఎఫ్ క్యాంపు



టీబీ నోడల్ అధికారి జే ప్రేమ్ కుమార్

ప్రజా గొంతుక/మర్రిగూడ: మండలంలోని శివన్నగూడలో టీబీ క్యాంపును జే ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి జలుబు, దగ్గు, తుమ్ములు వంటి లక్షణాలు ఉన్నవారు తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్ష చేయించుకొని వైద్యునీ సలహా మేరకు తెమ్మడా మరియు ఎక్సరే పరీక్షలు చేయించుకొన వలసిందిగా కోరారు.వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది అలాగే ప్రాథమిక దశలోనే వ్యాదీని గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని త్వరగా నయం చేయవచ్చును మరియు ఇతరులకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆ వ్యాధి ప్రబలకుండా ఉంటుంది అని అన్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారి నుంచి తెమ్మడ శాంపిల్స్ సేకరించి ఆసుపత్రికి పంపడమైనది ఇక ఈ క్యాంపులో డాక్టర్ శ్రీనివాస్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించినారు. బీపీ,శుగార్ పరీక్షలు చేయడమైనది, ఈ క్యాంపులో ఎస్ టి ఎస్ సైదులు, ఏఎన్ఎమ్స్, స్వరూప, గౌతమి, ఆశాలు, దుర్గమ్మ, సుజాత, మేరీ ,అంగన్వాడీ టీచర్ సువర్ణ, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గురుకులాలా నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలి

ప్రజా గుంతక పెద్దపెల్లి ప్రతినిధి :










జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ హాస్టల్, రెసిడెన్షియల్ గురుకులాల, కేజీబీవి నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత హాస్టల్ వార్డెన్ లు, గురుకులాల ప్రిన్సిపాల్ లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు అందించే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ గా ఉండాలని, వర్షా కాలం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈగలు, దోమలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాల్లో ఎక్కడ చుక్క నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో ఎక్కడ డార్క్ ఏరియా ఉండవద్దని, ప్రతి చోట లైట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. త్రాగు నీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని అన్నారు.సిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. హస్టల్స్ పరిసరాలలో ఎక్కడైనా పాములు, తేలు వంటి విషపు జీవాలు సంచారం ఉందా పరిశీలించాలని, ఒక వేళ ఎక్కడైనా విష జీవులను గుర్తిస్తే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాల వ్యాప్తి అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏఎన్ఎం ల ద్వారా విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, గురుకులాలలో అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని , వైరల్ జ్వరాలు లక్షణ గల పిల్లలకు వెంటనే వైద్య సహాయం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు , బాత్ రూం వినియోగించిన తర్వాత చేతులను విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హస్టల్స్ లలో స్టాఫ్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా వార్డెన్స్ చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం వేడిగా ఎప్పటికప్పుడు తయారు చేసి అందించాలని, నిల్వ ఉంచిన భోజనం పెట్టవద్దని, వంటకు నాణ్యమైన సామాగ్రి , తాజా కూరగాయలను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఫుడ్ పాయిజన్ వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని, ప్రిన్సిపాల్స్ , హస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలెశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్లు, గురుకులాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడంగల్ మీద తీసుకున్న రుణాలకి రుణమాఫీ వర్తింప చేయాలి



తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అడంగల్ మీద తీసుకున్న రుణాలకి పట్టా పాస్ పుస్తకం లేనివారికి రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ, బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. భద్రాచలం నియోజకవర్గం లో చాలామందికి పట్టాలు లేవని, అలాగే అసైన్మెంట్ లాండ్స్ లో చాలామంది పొజిషన్లో ఉన్నారని, వారికి కూడా పట్టాలు లేనందున వీరందరికీ రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వస్తున్నందున ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, రైతు సంఘం సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్స్ బొల్లి సూర్యచంద్రరావు, ఎలమంచి శ్రీనుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చంద్రయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి :

ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర 76వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ముందస్తుగా భారతదేశ ఏర్పాటు కోసం అమరవీరులైన స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలతోని ఈ దేశం ఏర్పాటు అయిందని వారికి ఘనంగా కొవ్వతులతో నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 కు ముందు బ్రిటిష్ సామ్రాజ్యంపై యుద్ధం చేసి భారతదేశ ఏర్పాటు కోసం లక్షలాదిమంది పోరాటం చేసారనిఎంతో మంది అమరులయ్యారని వారి త్యాగాల ఫలితమే నేడు 76 స్వతంత్ర దినోత్సవం అని అన్నారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ భారత దేశ ఏర్పాటులో క్రియాశీలకంగా వ్యవహరించి ఆనాటి నుండి నేటి వరకు దేశ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎంపీ గడ్డ వంశీకృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ప్రజలందరి సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఘనంగా కోవత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిగురు రాజేందర్ , తొట్ల రాజ కొమురయ్య. మోహన్ రెడ్డి. పిట్టల రవి. పిట్టల సది. కొమురయ్య , తుమ్మల కొండయ్య. నరసయ్య ,ఎల్లారెడ్డి. ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి...

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారం పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరముల నుండి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్. డి. ఓ. పెద్దపల్లి గంగయ్య , తహసీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్ చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ , సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ ఎస్.చరణ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలత, చేనేత జోలి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ , ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ పై సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

శివ సాయి మార్కెటింగ్ డైరెక్టర్ బుద్ధా శ్రీనివాస్ గుప్తా

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యరశ్మి నుంచి విద్యుత్ ను ఉత్పత్తి చేసే సోలార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని ప్రతి ఒక్కరు ద్వినియోగం చేసుకోవాలని శివసాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధా శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం స్థానిక మమత ఇన్లో సోలార్




విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన కల్పించి మాట్లాడారు. సూర్యాపేటలో ప్రతి ఇంటికి సోలార్ అందించేందుకు రూ 78 వేల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. సోలార్ ఏర్పాటుకు రూ 2లక్షల 6వేల అవుతుందని ప్రభుత్వం అందిచే సబ్సిడీ పోను రూ లక్ష 30వేలకు సోలార్ అమర్చడం జరుగుతుందన్నారు. దీన్ని ద్వారా నెలకు రూ 300ల నుంచి 400ల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకొని గృహ అవసరాలకు వినియోగించుకోవచ్చన్నారు. సోలార్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడంతో పాటు పరిమిత కరెంట్ను కాకుండా అపరిమితంగా కరెంట్ను వాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి.వి.గుప్తా, బైరు రమేష్, మాశెట్టి భాస్కర్, నక్క రాజు, గోవిందొడ్డి, బైరెడ్డి సత్యనారాయణ, దాసరి సతీష్, కర్నాటి సురేందర్, జె.శ్రీనివాసరావు, సాయి కార్తీక్, సందీప్, రాంబాబు తదితరులు ఉన్నారు.

# మా ఊరికి దారేది" దీక్ష విజయవంతం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



జాతీయ రహదారులపేరుతోప్రజల్నివంచిస్తున్న ప్రభుత్వాలు!? నేలకొండపల్లి: జాతీయ రహదారుల పేరుతో ప్రభుత్వాలు ప్రాణాల్ని వంచిస్తూ, కార్పోరేట్ శక్తులు,పెట్టుబడిదారులకు ఏజెంట్లుగా సేవ చేస్తున్నాయని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు, ప్రముఖ కవి, రచయిత నల్లమోతు తిరుమల రావు విమర్శించారు. బుధవారం ఆమ్ఆద్మీపార్టీ ఆద్వర్యంలో పసుమర్తి శ్రీనివాస్ చేపట్టిన మాఊరికి దారేది ? జాతీయ రహదారి అప్రోచ్ రోడ్డు కొరకునిరసన దీక్ష లను ఆయన ప్రారంబించి ప్రసంగించారు. మాఊరికి దారేది పేరుతో శ్రీనివాస్ ఒకరోజు నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజల భూములు గుంజుకొని,టోల్ టాక్స్ పేరుతోఏళ్ళతరబడి జేబులు కొల్లగొట్టడం కోసం అవకాశం కల్పిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు సౌకర్యం గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆదానీ,అంబానీ,మెగా కృష్ణ రెడ్డి లాంటి కార్పోరేట్ శక్తులచేతిలో ప్రభుత్వాలు కీలుబొమ్మలు గా మారాయని దుయ్యబట్టారు. జాతీయ రహదారి పేరు ప్రభుత్వాలకు, లాభాలు కార్పోరేట్ శక్తులకు, భూ నిర్వాసితులు గా, బాధితులుగా,సౌకర్యాలు లేనివారు గా ప్రజలు ఉండాలా? అని ప్రశ్నించారు. పేదప్రజల నాణ్యమైన ఉచిత విద్యా, వైద్యం గురించి పట్టించుకోని ప్రభుత్వాలు కమీషన్ల కోసం కార్పోరేట్ శక్తులకు దళారీలు గా మారి సేవ చేస్తున్నాయని విమర్శించారు మ.పసుమర్తిశ్రీనివాస్ మాఊరికి దారేది? పేరుతో చేస్తున్న నిరసన దీక్ష కు అన్నివర్గాలు మద్దతు తెలపాలని కోరారు. ఆయనదీక్షను మనసారా అబినందించారు. ప్రముఖపర్యాటకకేంద్రం, చారిత్రక ప్రాధాన్యం గల పట్టణం నేలకొండపల్లి,ఆసియా ఖండంలో నే పెద్ద బౌద్ధ స్తూపం,భక్తరామ దాస్ జన్మస్థలం, రైల్వేస్టేషన్, రైతులకు ప్రయోజనం ,విస్తరించిన గ్రానైట్ పరిశ్రమ,చెరుకుకర్మాగారంతదితర ప్రాదాన్యత లరిత్య నేలకొండపల్లి పట్టణం వద్ద నేషనల్ హైవే కి అప్రోచ్ రోడ్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్లో ఈవిషయం లో జరిగే ఆందోళన లో ప్రజలు, ప్రజాస్వామ్య శక్తులు కలిసిరావాలని ఆయన కోరారు. ఈఆందోళనా కార్యక్రమం ను ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ బలపర్చుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు , ఆప్ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, సిపిఎం నాయకులు కొత్తారమేష్,మందడపు మురళి,కె వి రెడ్డి,అభిషేక్,బిఆర్ స్ నాయకులు నాగుబండి శ్రీనివాస్,యుండి వాజీద్,బసిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు జేసిబికృష్ణ,యంయల్ పార్టీ నాయకులు పగిడికత్తులరాందాస్ తదితరులు ప్రసంగించారు వికలాంగుల సంక్షేమం సంఘం నేత కర్ణాకర్, ఆచార్యుల గూడెంమాజీ సర్పంచ్ శ్రవణ్,రైతు నాయకులు వీరారెడ్డి, రామయ్య,పైనంపల్లి గ్రామ నాయకులు చలమయ్య,నాయకులు నాచేపల్లి గ్రామం కాకనూరి మల్లికార్జునరాజేశ్వరాపురం నాయకులు,రావుపాల్గొన్నారు. రెండు గంటల పాటు జరిగిన దీక్ష కు 476 మంది సంతకాలు చేసి సంఘీభావం తెలపటం హర్ష నీయం.

# జిల్లాజడ్జినికలిసిన,అలంపూర్,న్యాయవాదులు ..

స్వతంత్రదినోత్సవవేడుకలకు రావలసిందిగా ఆహ్వానం.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్, కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు అయిన తర్వాత,మొదటిసారీన్యాయవాదుల సంఘం అధ్యక్షులు మలిపెద్ది సురేష్,కుమార్,ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు యాకోబు,ప్రధానకార్యదర్శిఆంజనేయులు,సహాయ కార్యదర్శిచిన్నకిషన్ రావులు బుధవారం జోగులాంబ గద్వాల ప్రిన్సిపల్ జిల్లా సెకండ్, సెషన్స్ జడ్జి కె. కుషనీ మర్యాదపూర్వకంగాకలిసి, పుష్పగుచ్చం అందజేసి, అలంపూర్ కోర్టుఆవరణలోనిర్వహిస్తున్నస్వతంత్రదినోత్సవవేడుకులకురావాల్సిందిగా,ఆహ్వానించినట్లు,అధ్యక్షులుమలిపెద్దిసురేష్,కుమార్ తెలిపారు. అలంపూర్,బార్ అసోసియేషన్,ఆధ్వర్యంలో అలంపూర్ లో సీనియర్,న్యాయవాదు లైననారాయణరెడ్డి,శాంతి మల్లప్ప,ఎస్. ఈదురు భాష,తెలంగాణబార్,కౌన్సిల్ సభ్యులు గద్వాల నడిగడ్డ వాసి కొండారెడ్డి తదితరులకుఅలంపూర్ బార్అసోసియేషన్,తరపునసన్మానకార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఅధ్యక్షులు మలిపెద్ది సురేష్ ఒక పత్రికప్రకటనలోతెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెకండ్ సెషన్స్ జడ్జి కె. కుష వస్తున్నట్లు అధ్యక్షులు మల్లిపెద్దిసురేష్,చెప్పారుజిల్లాజడ్జినికలిసినవారిలో గద్వాల సీనియర్ అడ్వొకేట్ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.



## రుణమాఫీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు కొత్త రుణాల చెక్కులను బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రైతులకు అందజేశారు. దుమ్ముగూడెం గ్రామంలో బుధవారం దుమ్ముగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా అమలు చేస్తుందని, రైతులు ఎక్కడ అధైర్య పడవద్దు అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి తెల్లం సీతమ్మ, సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, డిసిసిబి ఏజీఎం జి. ప్రవీణ్, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్. త్రిమూర్తులు, సొసైటీ డైరెక్టర్ లు, శ్రీనుబాబు, బొల్లి. వెంకట్రావ్, బొల్లి. సూర్యచంద్రరావు, కాలువ. పూర్ణయ్య, పిసోడి. వెంకటేశ్వర్లు, పాయం. చలపతి రావు, సొసైటీ సీఈఓ బిందు, స్టాఫ్ గంగరాజు, సురేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్గా డాక్టర్ రమేశ్ ఎఫ్ఏసీగా బాధ్యతల స్వీకరణ



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్గా డాక్టర్ బి. రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ బి.రమేష్ జమ్మికుంటకు ట్రాన్స్ఫర్ అయ్యారు. ఆయన్ను కాలేజీ విద్యా శాఖ కమిషనరేట్ ఆఫీసు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ కళాశాల పూర్తి అదనపు బాధ్యతల ప్రిన్సిపాల్గా విధులలో చేరారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్కు పుష్పగుచ్ఛం అందించి..శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె. రాజేంద్రం, డాక్టర్ ఎస్. ఓదేలు కుమార్, డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, డాక్టక్ ఉమాకిరణ్, డాక్టర్ గణేశ్, డాక్టర్ రవి, పి.శ్రీనివాస్రెడ్డి, ఎల్. రవీందర్, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్, ప్రశాంత్, రమేష్, అరుణ్ రాజ్, సాయి, అనూష తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత.

## ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ లో అక్రమంగా తరలిస్తున్న 3.920 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్టు ఎస్సై శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు రోజువారి తనిఖీల్లో భాగంగా స్థానిక పెద్ద చెరువు వద్ద తమ సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా, అనుమానాస్పదంగా కరీంనగర్ నుండి పెద్దపల్లి కి

వెళ్తున్న ఒక ద్విచక్ర వాహనదారున్ని పట్టుకొని విచారించగా, నాలుగు గంజాయి ప్యాకెట్ తో ఉన్న బ్యాగు లబ్ధమైనట్లు ,నిందితుడు బద్దిపడగే సంజీవరెడ్డి శంకరాపట్నం మండలం కరీంనగర్ గా గుర్తించారు. కుటుంబ భారం నిమిత్తం తక్కువ సమయం లో ఎక్కువ సంపాదించాలనే ఆలోచనతో ఒరిస్సా కు చెందిన తన భావ కౌండ రాజారం ద్వారా ఈ గంజాయి సరఫరా చేస్తున్నానని గత రెండు నెలల్లో రెండుసార్లు గోదావరిఖనికి గంజాయి సరఫరా చేశానని, అదే క్రమంలో బుధవారం రోజున లింగాపూర్ నుండి సరఫరా నిమిత్తం గోదావరిఖనికి వెళ్తుండగా సుల్తానాబాద్ లో పోలీసులు పట్టుకున్నారని నిందితుడు తెలిపాడు . స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 98000 ఉంటుందని, నిందితుడు నుండి ఒక ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని, సుల్తానాబాద్ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్, ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుల్ తిరుపతి, గణేష్ హోంగార్డు సంపత్ లు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాల పై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న అన్నారు. పెద్దపల్లి రంగంపల్లి లోని మహాత్మజ్యోతి బాపులే కళాశాలలో ఎంజేపీటీబీసీర్స్ విద్యార్థులకు భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత , సురేష్ తో పాటు విద్యార్థులు మరియు కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



ప్రజా గొంతుక ఆగస్టు 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలో నాడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన పర్యటన కు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉదయం 11:45 గంటలకు హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12:50 కు ములకలపల్లి మండలం లో పూసుగూడెం గ్రామానికి చేరుకొని. అనంతరం సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ను ప్రారంభించి ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వైరా లో జరుగు బహిరంగ సభలో పాల్గొని రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

# బూర మల్లేషం బచ్చన్నపేటలో ప్రచారం

## రాట్నం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు ఈ నెల 18 న ఉన్నందున బచ్చన్నపేట మండల పద్మశాలీలు అందరు కలిసి రాష్ట్ర అధ్యక్షులుగా, పోటీ చేస్తున్న విద్య వంతులు , రిటైర్డ్ టీచర్ బూర మల్లేషం కి మద్దతు తెలుపుతూ మల్లేషం గుర్తు రాట్నం గుర్తుకు ఓటు వేయాలని ఎలక్షన్ ప్రచారం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్, పద్మశాలి సంఘం బచ్చన్నపేట అధ్యక్షులు మచ్చ నరేందర్, గోపాల్ నగర్ అధ్యక్షులు గుండా కేషవులు, మరియు పద్మశాలి సంఘం జిల్లా నాయకులు మంగళపల్లి కృష్ణమూర్తి , గుర్రపు బాలరాజు , బేతి కృష్ణమూర్తి , కొండ హరికృష్ణ , పెండెం నాగేష్ , వేముల వేంకటేశ్వర్లు , రాములు , ఘనపురం వెంకటేశ్వర్లు , నాగేష్ , వల్లాల శ్రీనివాస్ , బొమ్మ జనార్దన్ , పలువురు పాల్గొన్నారు .